ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 07.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. పుట్టపాక నేత కళాకారులు జాతీయ స్థాయిలో రెండు పురస్కారాలు అందుకున్నారు.

2. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నుంచే అమలు కాని హామీలను ఇచ్చిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు.

3. ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని తగ్గించటాన్ని పునఃపరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**చేనేత దినోత్సవం:**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత , జౌళీ రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన 24 మంది చేనేత కారులు , వ్యాపార వేత్తలు జాతీయ పురస్కారాలు అందుకున్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈ పురస్కారాలు అందజేశారు. నాణ్యమైన ఇక్కత్ చేనేత పనితనానికి ప్రసిద్ధి చెందిన , యాదాద్రి భువనగిరి జిల్లా పుట్టపాక నేత కళాకారులు జాతీయ స్థాయిలో రెండు పురస్కారాలు గెలుచుకుని తమ ప్రత్యేకత చాటుకున్నారు. మరిన్ని వివరాలు మా ప్రతినిధి ఎంఎస్ లక్ష్మీ అందిస్తున్నారు:

(Voice Package:

డబుల్ ఇక్కత్ అంటేనే చేనేత అభిమానులకు పుట్టపాక గుర్తొస్తుంది. ఎంతో క్లిష్టమైన డబుల్ ఇక్కత్ కు సహజ రంగుల అద్దకంతో ఆ గ్రామానికి చెందిన యువ చేనేత కళాకారుడు గూడ పవన్ అరుదైన కళా ఖండాన్ని సృష్టించి జాతీయ చేనేత పురస్కారం అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ డిల్లీ లో జరిగిన ఉత్సవంలో ఈ ఉదయం ఈ పురస్కారం అందజేశారు. 25 వేల రూపాయిల ఖర్చుతో నేసిన సహజ రంగుల , వర్ణ భరిత, చేనేత ఇక్కత్ చీరను సృష్టించటానికి తాను చేసిన కృషిని పవన్  ఆకాశవాణికి ఇలా చెప్పారు.

(Soundbyte-Pavan)

అలాగే పుట్టపాకకు చెందిన నర్మద  – చేనేత వస్త్రాలను మార్కెట్ చేసేందుకు చూపిన ప్రత్యేక చొరవకు గాను - నరేంద్ర హ్యాండ్ లూమ్స్ తరఫున జాతీయ పురస్కారం అందుకున్నారు.

(Soundbyte-Narmada)

చేనేత రంగంలో విశేష ప్రతిభ చూపిన నేతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈరోజు పురస్కారాలు అందించి గౌరవించింది.)

-----------MSL

**జాతీయ చేనేత దినోత్సవం**

జాతీయ చేనేత దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. హైదరాబాద్  , పీపుల్స్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో , చేనేత రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 33 మంది చేనేత  కారులు, కార్మికులు, డిజైనర్లకు కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా వంద స్టాళ్లతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఎలక్ట్రానిక్ మడత ఆసు మిషన్ ను మంత్రి పరిశీలించారు.

పలు జిల్లాలలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద గల నేతన్న విగ్రహానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,

కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి, కేకే మహేందర్ రెడ్డి , స్థానిక నాయకులు పూలమాలలు వేశారు.

జగిత్యాల జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

పిటిసి, జగిత్యాల, సిరిసిల్ల

<u>**కిషన్ రెడ్డి**</u>

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నుంచే అమలు కాని హామీలను ఇచ్చిందని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని , రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా అణిచివేశారని ఆరోపించారు. ఈ ఉదయం ఢిల్లీలో మంత్రి విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ , కేంద్ర ప్రభుత్వంపై అర్థం లేని ఆరోపణలు చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మైనారిటీ, యూత్, బీసీ డిక్లరేషన్ ల పేరిట ప్రజలను మభ్య పెట్టిందని ఆరోపించారు.

ఎం.ఎస్.ఎల్
పామాయిల్ సుంకం :

ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 27.5శాతం నుంచి 16.5శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు విజ్ఞప్తి చేశారు.

పీ టీ సీ యాదాద్రి భువనగిరి

**పోస్టులు**

రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక సంఘం 12 వందలకు పైగా పోస్టులను త్వరలో భర్తీ చేయనుంది. ల్యాబ్ టెక్నిషియన్ పోస్టులకు నిర్వహించిన పరీక్షలో ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ ను బోర్డ్ విడుదల చేసింది.

ఎం.ఎస్.ఎల్

బ్రేక్

ఆధార్ – రైతులు

ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్యని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారిణి వినీత చెప్పారు. ఆకాశవాణితో ఆమె మాట్లాడుతూ....

(వినీత, సౌండ్ బైట్)

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**నిర్మల్ జిల్లా**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సరస్వతి కాల్వ ద్వారా సాగునీటిని బిజెపి శాసనసభ పక్ష నేత , ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండకపోయినా అధికారులను ఒప్పించి నీటిని విడుదల చేసేలా తగు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

పిటిసి, నిర్మల్

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ బస్టాండ్ సెంటర్ లో నాలుగు రోజుల పాటు వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్ష ప్రదర్శనలో 20 రకాలకు పైగా ప్రామాణిక , సాంప్రదాయ ఉత్పత్తుల ప్రదర్శన ను నిర్వహిస్తున్నారు. ఈ ప్రదర్శనను మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు.

పిటిసి, మహబూబాబాద్

భూ-భారతి, నిర్మల్:

భూభారతి, గ్రామ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులన్నింటిని వెంటనే పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

పిటిసి, నిర్మల్ జిల్లా

భూ-భారతి దరఖాస్తులు:

భూభారతి దరఖాస్తులు పరిశీలించటానికి ఆగస్టు 15ను ప్రభుత్వం గడువుగా నిర్ణయించిందని, ఈ దరఖాస్తుల పరిశీలన సత్వరం పూర్తి చెయ్యాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

--పిటిసి, వరంగల్

తల్లి పాల వారోత్సవాలు

తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా అంగన్ వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామంలోని అంగన్వాడీలో , కాగజ్ నగర్ లోని బట్టుపల్లిలో , బెజ్జూర్ లోని ఎలుకపల్లి , తిర్యాని మండలంలోని గిన్నెదరి లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా CDPO

సాదియా, పంచాయతీ సెక్రటరీ హరీష్ మాట్లాడుతూ ... తల్లిపాలలో పోషకాలు అధికంగా ఉంటాయని అన్నారు.

- పీ టీ సీ యాదాద్రి భువనగిరి

వర్షాలు...

రాష్ట్రంలో ఈరోజు నుంచి మూడు రోజుల పాటు ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలలో , రేపు జనగామ , సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణ పేట, గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

-డెస్క్

కలెక్టర్ – యాదాద్రి:

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నిన్న రాత్రి , రాజాపేట మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు.

- పీ టీ సీ యాదాద్రి భువనగిరి

జగిత్యాల తనిఖీలు...

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలను విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్, జిల్లా విద్యాశాఖాధికారి రాముతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు , విద్యార్థుల హాజరును పరిశీలించారు.

-పిటిసి, జగిత్యాల

పిడుగుపాటుతో రైతు మృతి

పిడుగుపాటుకు ఆసిఫాబాద్ జిల్లా పార్డీ గ్రామంలో ఒక రైతు మృతి చెందాడు. పొలం పనులకు వెళ్లగా, వర్షం కురుస్తుండడంతో ఇంటికి వస్తున్న క్రమంలో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

పిటిసి, ఆసిఫాబాద్